# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 08-05-2025 పేజీలు : 8




అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే

## ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వాజేడు, మే 07, (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వాజేడు మండలంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా మండలంలోని టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని, వాజేడునాగారం నుండి పాయబట్ల గ్రామం వరకు బీ.టి రోడ్డు నిర్మాణం, వాజేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఏడ్జర్లపల్లి గ్రామం నుండి ముత్తారం వరకు బీ.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 లక్షల వ్యాయంతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనాన్ని ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామంలో 57 మందికి, వాజేడునాగారం గ్రామంలో 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు.

6 లో..



2 లో..

మొక్కలు నాటించే పనిలో ప్రభుత్వాలు

చెట్లను కోపించే పనిలో

## విద్యుత్ అధికారులు

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. మూడు రోజులుగా విద్యుత్కు అంతరాయం

పర్వతగిరి, మే 07 (ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలకేంద్రానికి చెందిన కొంగ సత్యం బొందవాగు పక్కన తన వ్యవసాయ భూమిలో పౌల్ట్రీ ఫామ్ నిర్మించుకొని వ్యవసాయంతో పాటు పౌల్ట్రీ ఫామ్ ని కూడా చూసుకుంటున్నారు. ఈ నెల ఐదో తారీకు రాత్రి 10 గంటల 30 నిమిషాలకు పోయిన కరెంటు ఏడో తారీఖు ఉదయం 10 గంటల వరకు కూడా రాకపోవడంతో కోళ్లకు నీటి కొరత ఏర్పడి ఆటోలో వేరే దగ్గర నుండి నీటిని తీసుకొచ్చి కూలీల సహాయంతో కోళ్లను పెంచుతున్నారు.

పరకాల, మే 07, ప్రజా జ్యోతిః ఃకాంగ్రెస్ పార్టీ నిర్మాణంతోపాటు కార్యకర్తలను కాపాడుకుంటాం అని,త్వరలోనే గ్రామ మండల బ్లాక్ అధ్యక్షులను పూర్తిస్థాయిలో నియమిస్తామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన నిర్వహించిన పరకాల నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్లు మస్కుద్ అహ్మద్ అమీర్ అలీ ఖాన్, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, ఏఐసిసి ఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి పాల్గొన్నారు.



7 లో..

## పార్టీ మారని వారికే కమిటీలలో ప్రాధాన్యత

భూ సమస్యలు లేని గ్రామాలుగా

## తీర్చిదిద్దుకోవాలి

– ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

- జిల్లా కలెక్టర్‌సత్య శారద

4 లో..



# ఉద్యోగులపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సరికాదు

**- యు ఎస్ పి సి వరంగల్ జిల్లా నాయకులు**




**వరంగల్‌సిటీ,మే 07 (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, వరంగల్ జిల్లా శాఖ సమావేశం బుధవారం వరంగల్ నగరంలోని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా యు ఎస్ పి సి నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేకమార్లు ఉద్యోగ సంఘాలు ముఖ్యమంత్రిని, మంత్రులను, అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించి, విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్లనే ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్యవేదిక (టి జి ఈ జాక్) ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరిగింది . వాస్తవంగా ఉద్యోగులు అడిగినవి తమకు న్యాయంగా రావాల్సిన వాటి గురించే అడుగుతున్నారు తప్ప, గొంతెమ్మ కోరికలు కాదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి పెండింగ్లో ఉండి న్యాయంగా రావలసినటువంటి ఐదు డీఏ లు, పీఆర్సీ, ఉద్యోగులకు హాస్పటల్లో ట్రీట్మెంట్ కొరకు హెల్త్ కార్డులు, పాత పెన్షన్ విధానం అమలు అలాగే ఉద్యోగులు, తమ వేతనం నుంచి మినహాయించిన జెడ్పి జిపిఎఫ్, టీఎస్ జెఎల్ఐ లోన్లు గత మూడు సంవత్సరాలుగా ఏ ఒక్కరికి ఇవ్వడం లేదు. 2024 మార్చి నుండి రిటైర్ అయినటువంటి ఉపాధ్యాయులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వకుండా, పెన్షన్ మంజూరు చేయకుండా అనేక ఇబ్బందులకు ప్రభుత్వం గురిచేస్తుంది. ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాల్సిన అంశం ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమే అనే విషయం మర్చిపోవద్దు. న్యాయంగా రావలసిన వాటిని ఉద్యోగులు అడుగుతున్నారు తప్ప బోనస్ కానీ గొంతేమ్మ కోరికలు కోరడం లేదు. కానీ ముఖ్యమంత్రి ఉద్యోగులను అవమానించే విధంగా మాట్లాడడం సరైన విధానం కాదు. ప్రభుత్వ పెద్దగా, ఒక తండ్రిగా ఉద్యోగులను పిలిచి సామరస్యంగా చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలి తప్ప బహిరంగ వేదికలపై ఉద్యోగులను అవమానపరిచే విధంగా మాట్లాడడం సరికాదు. ముఖ్యమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలను ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ(యు ఎస్ పీ సీ) వరంగల్ జిల్లా శాఖ నిరసిస్తున్నది. ఇప్పటికైనా జేఏసీ నాయకులను చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించాలని, లేనిచో ఉద్యోగులు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ వరంగల్ జిల్లా శాఖ నాయకులు సి.సుజన్, ప్రసాద రావు, యు అశోక్, కె నరసింహులు, టి. ఆనందచారి, ఎం నరసింహ చారి, కే సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సీకేఎం ఆసుపత్రిలో చల్లని మజ్జిగ పంపిణీ

**వరంగల్‌సిటీ,మే7(ప్రజాజ్యోతి):** నగరంలోని చంద్రకాంతయ్య మెమోరియల్ ప్రసూతి ఆసుపత్రిలో(సి కె ఎం) చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.



బుధవారం వేసవి ఎండలు నేపథ్యంలో శివనగర్ కు చెందిన బత్తుల సత్యం సంధ్యారాణి వివాహ మహోత్సవం పురస్కరించుకొని సీకేఎం ఆసుపత్రిలో ధరణి సాయి సేవా సంఘం వారి సౌజన్యంతో సుమారు వందమంది పేషెంట్స్ కు సిబ్బందికి చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం సంధ్య దంపతులు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించిన ధరణి సాయి సేవా సంఘం నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ధరణి సాయి సేవా సంఘం బాధ్యులు, బత్తుల సత్యం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటించే పనిలో ప్రభుత్వాలు-చెట్లను కోపించే పనిలో విద్యుత్ అధికారులు

**- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. మూడు రోజులుగా విద్యుత్కు అంతరాయం**




**పర్వతగిరి, మే 07 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలకేంద్రానికి చెందిన కొంగ సత్యం బొందవాగు పక్కన తన వ్యవసాయ భూమిలో పౌల్ట్రీ ఫామ్ నిర్మించుకొని వ్యవసాయంతో పాటు పౌల్ట్రీ ఫామ్ ని కూడా చూసుకుంటున్నారు. ఈ నెల ఐదో తారీకు రాత్రి 10 గంటల 30 నిమిషాలకు పోయిన కరెంటు ఏడో తారీఖు ఉదయం 10 గంటల వరకు కూడా రాకపోవడంతో కోళ్లకు నీటి కొరత ఏర్పడి ఆటోలో వేరే దగ్గర నుండి నీటిని తీసుకొచ్చి కూలీల సహాయంతో కోళ్లను పెంచుతున్నారు. అయినా సమయానికి నీరు తగిన వెల్తూరు అందక కొన్ని కోడి పిల్లలు చనిపోయాయని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఫార్మ్ యజమాని కొంగ సత్యం మాట్లాడుతూ కరెంటు అధికారుల నిర్లక్ష్యంతో ఒక రోజుకు దాదాపు పదివేల రూపాయల వరకు నష్టపోతున్నానని ఇలా రెండు మూడు రోజుల నుండి కరెంటు సప్లై నిలిచిపోవడంతో దాదాపు 50 వేల వరకు నష్టం పరిహారం వాటిల్లిందని వాపోయారు. కరెంటు బిల్లు ఏ ఒక్క రోజు కూడా మా మీటర్ దగ్గరకు వచ్చి స్కాన్ చేసి తీసింది లేదు, ఒక నెల బిల్లు పంపియకుండా పెండింగ్లో పెట్టి రెండు మూడు నెలలకు ఒకసారి పంపిస్తే 15 నుంచి 20,000 వేల రూపాయల బిల్లు వస్తుంది. ఒక్కసారి అంత పెద్ద మొత్తంలో బిల్లు చెల్లించాలంటే అధిక భారం అవుతుందని, ఏ నెల కా నెల బిల్లు చెల్లించుకుంటే తక్కువ మొత్తంలో తొందరగా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రెగ్యులర్ గా కరెంట్ బిల్లులు చెల్లించిన వారికి ఇలా కరెంటు కోతలు విధిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని 24 గంటలు కరెంటు సప్లై చేసే విధంగా చర్యలు చేపట్టాలి అన్నారు.**మూడు రోజుల వ్యవధిలో కొన్ని సార్లు ట్రిప్ అయినా కరెంట్:**ఏదో మరమ్మతుల పేరుతో వినియోగదారులకు ఎలాంటి సమాచారం లేకుండా మూడు రోజుల వ్యవధిలో పర్వతగిరి టౌన్ ఫీడర్ దాదాపు 50 సార్లకు పైగా ట్రిప్ అయిందని, వేసవికాలంలో ఎన్నిసార్లు కరెంటు పోయి వస్తే టీవీలు కూలర్లు ఫ్రిజ్లు ఫ్యాన్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులుకాలిపోతాయని గ్రామస్తులు మండిపడుతున్నారు.**విద్యుత్ అధికారుల పనితీరు ఇలా....**పర్వతగిరి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో విద్యుత్ అధికారులు కరెంటు తీగల కింద ఉన్న పెద్ద పెద్ద వృక్షాలైన మొక్కలైన కరెంటు తీగలకు తగిలితే కర్ర కోత మిషన్లు తెచ్చి మొదటికే కోసేస్తున్నారు. గతంలో అయితే కరెంటు తీగల కింద ఎంత పెద్ద చెట్టు ఉన్న పైకి ఎక్కి తీగలకు తగిలే కొమ్మలు మాత్రమే చెలిగేవారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు, లైన్మెన్, జూనియర్ లైన్మెన్ ఏ ఒక్కరు కూడా కరెంటు పోల్ ఎక్కే స్థితిలో లేరని చెట్లు ఎక్కి కొమ్మలు కొట్టే వారెవరు అని గ్రామస్తులు చర్చించుకుంటారు.

**మొక్కలు నాటించే పనిలో ప్రభుత్వాలు....**

గత ప్రభుత్వాలు పచ్చదనంతో పల్లెలు కళకళలాడే విధంగా ఉండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కార్యక్రమం పేరిట టిఆర్ఎస్ ప్రభుత్వంలో హరితహారం కార్యక్రమం పేరిట ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నర్సరీల పెంపకం, మొక్కలు రోడ్డు కిరువైపులా మొక్కలు నాటి గ్రామపంచాయతీ సిబ్బంది చేత, ఈజీఎస్ పనుల చేత నాటిన మొక్కలకు పరిరక్షించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటుంటే, ఒకవైపు విద్యుత్ అధికారులు కరెంటు తీగలకు తగులుతున్నాయన్న పేరుతో నాటిన మొక్కలను మొదటికే నరకడం మొదలుపెట్టారు. మొక్కలను సంరక్షించే సంబంధిత అధికారులు విద్యుత్ అధికారులపై తగిన చర్యలు తీసుకొని నాటిన చెట్లను కాపాడాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు, వృక్ష ప్రేమికులు అన్నారు.



# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**మరిపెడ,మే07(ప్రజా జ్యోతి):** విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలనిమరిపెడవిద్యు్ ఏఈపావనివినియోగదారులకు సూచించారు.మరిపెడ పట్టణం లో సమ్మర్ యాక్షన్ లో భాగంగా రత్న స్కూల్ సమీపంలో లో వోల్టేజి సమస్య తో ఇబ్బందులు పడుతుండంతో100కెవిట్రాన్స్ఫర్నుఏర్పాటుచేసిప్రారంభించారు. అనంతరంవినియోగదారులకు,విద్యుత్ సిబ్బందికి విద్యుత్ భద్రత వారోత్సవాలసందర్బంగాఅవగాహనసదస్సునునిర్వహించారు. విద్యుత్సరఫరాలోసమస్యలుతలెత్తితేవినియోగదారులుసొంతంగా మరమ్మతులుచేసుకోకుండా,సిబ్బందికిసమాచారం అందించాలని వినియోగదారులకు సూచించారు.విద్యుత్ ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఉమా



మహేశ్వర్ రావు,లైన్ మెన్ యాకుబ్ పాషా,లైన్ మెన్ లు బికు నాయక్,వాలు నాయక్,ఈ ఎల్ ఎం నాగమల్లు,ఏ ఫకృద్దీన్,లాలు,ఆదమ్ వినియోగదారులు ఉన్నారు.

# బిఆర్ఎస్ గూటికి చేరిన లావుడ్యా నరేష్

**గులాబీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి, మే 7 ,ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బుధవారంజయరాం తండా (కే)గ్రామానికి చెందిన లావుడ్యా నరేష్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరగా, పార్టీ విధానాలను నచ్చక మళ్లీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ లో బుధవారం చేరగా గులాబీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించినరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన




కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు లావుడ్యా వాసు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతికటించాలి

**- బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**

**- మే 20న సార్వత్రిక సమ్మెనువిజయవంతం చేయాలి**

**మరిపెడ,మే07(ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొచ్చిన నేపథ్యంలో దానిని నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ అఖిలభారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే 20న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను బంద్ కార్మికులు జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు.మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని బుధవారం సిటీ హమాలీల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు కొండ ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్యం లో కార్మికులకు కల్పించిన హక్కులను లేకుండా కాలరాస్తుందని ఉప్పలయ్య కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.గతంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్ల పేరుతో నూతన చట్టం తీసుకొచ్చిందని పేర్కొన్నారు.ఈ చట్టం ద్వారా కార్మికులకు పోరాడే హక్కు మాట్లాడే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.8 గంటల పని దినాల నుండి 12 గంటల వరకు పెంచిందని దీంతో కార్మికుల శ్రమను దోచుకుని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. కార్మికుల ఐక్యతను కోల్పోయే విధంగా కార్మిక సంఘాలపై తప్పుడు అభిప్రాయాలను మోపుతూ కార్మిక సంఘాల పోరాటాలకు విలువ లేకుండా కేంద్ర ప్రభుత్వం పూనుకుందని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సిఐటియు భావించిందని పేర్కొన్నారు. దేశంలో



ఉన్న అన్ని కార్మిక సంఘాల ఐక్యతతో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా సార్వత్రిక సమ్మెకు సైరన్ మోగిందని ఈ సమ్మెలో ప్రతి కార్మికుడు ప్రతి ఉద్యోగి ప్రతి శ్రామికుడు పాల్గొని విజయవంతం చేయాలని ఉప్పలయ్య కోరారు.అసంఘటిత రంగ కార్మికులుగా అమాలీలు ఎన్నో ఏళ్ల నుండి పనిచేస్తున్న వారికి నేటి వరకు సరైన గుర్తింపు లేదని ప్రభుత్వాలు కార్మికుల పేరుతో బడ్జెట్ కేటాయించి ఆ బడ్జెట్ ను కార్మికులకు దక్కకుండా నిధులు దారిమలిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికులు సాంఘిటతాంగ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మరిపెడ(బంగ్లా)పట్టణ హమాలి వర్కర్స్ యూనియన్(సిఐటియు) నాయకులు గుగులోతు రాందాస్, నల్లబోయిన సాయిబాబా,కే సైదులు దుండే శ్రీను,పోలబోయిన వీరన్న, ఇస్లావతు రమేష్,గొల్ల బుచ్చిమల్లు, నల్లబోలు రమేష్ తదితరులు ఉన్నారు.


# కూరాకుల యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారంఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి, మే07, ప్రజా జ్యోతి:**
రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన కూరాకుల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, 5 కేజీల ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, ఆనంతుల కృష్ణ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, చందు రామ్, ఎండీ యూసఫ్ ఎద్దు రమేష్, ఎల్లస్వామి, సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, దికొండ సంతోష్, చందు లక్ష్మను,స్థానిక నాయకులు పార్టీ ముఖ్య నాయకులు సదా శ్రీనివాస్, దికొండ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




**చిట్యాల( ప్రజా జ్యోతి ) మే 7,**
పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల మండలాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. 47 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 47 లక్షల5 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ అండగా ఉందని పేదల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నాం

# ఘనంగా శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుకలు


**మరిపెడ,మే07(ప్రజాజ్యోతి):**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం



బురహన్ పురం గ్రామంలో శతాధిక వృద్ధురాలు జాగాటి వెంకట నర్సమ్మ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. 1925లో జన్మించిన నర్సమ్మకు వెంకటయ్య,వీర స్వామి ఇద్దరు కొడుకులు.ఉపేంద్ర,సత్తెమ్మ కూతుర్లు. ఈ క్రమంలో మనుమలు, మనమరాండ్ల,నాలుగు తరాల కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపి జన్మదిన వేడుకలను నిర్వహించారు.

# భారతీయ జనతా పార్టీ మండల ఎస్ సి, మోర్చా అధ్యక్షుడు మెరుగు యాకయ్య

**చెన్నారావుపేట మే7( ప్రజా జ్యోతి):**భారతీయ జనతా పార్టీ




చెన్నారావు పేట మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా కంధాల చంద్రమౌళి మరియు మండల ఎస్ స్సీ మోర్చా అధ్యక్షుడు గా మెరుగు యాకయ్యా లా ను ఎన్నుకోవడం జరిగింది.మాకు ఇ బాధ్యతలు రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంట.రవి కుమార్ కి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ మాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా వినియోగిస్తూ మండలములో పార్టీ అభివృద్ధి కి పని చేస్తాము.

# ఐఎంఏ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు


**వరంగల్ సిటీ, మే 7 (ప్రజాజ్యోతి):**ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), వరంగల్ వారి



ఆధ్వర్యంలో నగరంలోని ఎంజీఎం ఆసుపత్రి క్యాజువాలిటీ మరియు ఐఎంఎ హాల్ ముందు బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ కె నాగార్జున రెడ్డి మరియు ఎంజీఎం సూపరింటెండెంట్ డా. కె కిషోర్ కుమార్ ఇట్టి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంజీఎం ఆసుపత్రికి వచ్చే రోగులకు మరియు వరంగల్ కు వచ్చే ప్రజల దాహార్తి తీర్చుడము కోసము వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఐఎంఎ వరంగల్ వారు ముందుకు రావడం సంతోషంగా ఉందని డా. కాళీ ప్రసాద్ మరియు డా. విజయచందర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమములో ఐఎంఎ ప్రెసిడెంట్ డా. నాగార్జున రెడ్డి, సెక్రటరీ డా. అజిత్ మహమ్మద్, ఫైనాన్స్ సెక్రటరీ డా. శిరీష్ కుమార్, పూర్వ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా. కాళీప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ డా. విజయచందర్ రెడ్డి, బిల్డింగ్ కమిటీ చైర్మన్ డా. బందెల మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంఓ డా. శశి కుమార్,డా. ప్రసన్న, డా.ప్రతాప్, డా. శ్రీనివాస్ కమిని తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట దగ్ధం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) మే 7,** మండలంలోని శాంతినగర్ గ్రామంలో



బుధవారం మొక్కజొన్న పంట అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. అదే గ్రామానికి చెందిన బాధిత రైతు కత్తుల ఓదెలు తెలిపిన వివరాల ప్రకారం రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో ఉండబడిన మొక్కజొన్న పంట బుధవారం రోజు 3 గంటల సమయంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపాడు. అప్పు చేసి పంటకు పెట్టుబడి పెట్టి చేతికి అంది వచ్చిన పంట కాలిపోవడంతో ప్రభుత్వం నుండి సాయం అందించాలని అధికారులను కోరారు.

# భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

**– ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన - జిల్లా కలెక్టర్‌సత్య శారద**





**వర్ధన్నపేట, మే 7(ప్రజా జ్యోతి):**
భూ భారతి చట్టం ద్వారా భూసమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను భూ సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూ భారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలవుతున్న వర్ధన్నపేట మండలం కట్రియాల, ఇల్లంద గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుల్లో పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసి, భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేయడమైనది. బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకున్నారు. భూ భారతిపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్ధన్నపేటను పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డుల తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సర్వే నంబర్ల మిస్సింగ్, పట్టా పాస్ పుస్తకాలు లేక పోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసు లు, హద్దుల నిర్ధారణ, పార్ట్ –బీ కింద చేర్చిన భూముల తదితర దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కను పనితీరును కలెక్టర్‌పరిశీలించారు. అనంతరం మండలంలోనిఇల్లంద వ్యవసాయ మార్కెట్లో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టార్పాలిన్ అందుబాటులో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రావాణా జరిగేలా చూడాలని మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తహసీల్దార్ విజయసాగర్, ఆర్డీఓ కార్యాలయ ఏవో రమేష్ సంబంధిత అధికారులు, ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి నర్సంపేట శాఖ కు ప్రశంష గుర్తింపు

**చిన జీయర్ స్వామి చే ప్రశంశా పత్రాలు అందజేత**



**నర్సంపేట, ప్రజాజ్యోతి:**
నర్సంపేట గ్రామం సత్య సాయి మందిరంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ, సభ్యుల సమావేశంలో అధ్యక్షులు ఎంవీ. కృష్ణ రావు కార్యదర్శి రేణుక ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అధ్యక్షులు మాట్లాడుతు గత రెండు మూడు మసాలనుండి శ్రీ రామానుజ సహస్రాబ్ది పురష్కరించుకొని భజన మండలి, కోలాట, చిందు యాక్ష గానం, ఒగ్గు, నృత్య ఇత్యాధి బృందాలు ఉమ్మడి వరంగల్ జిల్లా విటి అధ్యక్షులు శ్రీ బచ్చు. రాధాకృష్ణ పర్యవేక్షణలో బుదరావుపేట, ఖనాపూర్, నాచినపల్లి నర్సంపేట పరిధి వికాస తరంగిణి బృందం పర్యవేక్షణ లో రెండు మూడు దపాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ముంచింతల్ లో శ్రీశ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన రామానూజ జీయర్ స్వామి వారి ఏర్పాటు చేసిన శ్రీ రామానుజ 1009 వ సహస్రాబ్ది ఉత్సవాలకు తెలంగాణా ఆంధ్రప్రదేశ్ రాష్ట జిల్లాల భజన బృంధాలు వరంగల్ జిల్లా నుండి 18 భజన బృందాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఇట్టి వేడుకలు శ్రీ చిన జీయర్ స్వామి అహోబిల, దేవనాధ జీయర్ స్వామి వార్ల మధ్య ఎంతో ఘనంగా యజ్ఞ క్రతువులు హొమాది పూజాదికాలు నిర్వహించారు, ఇట్టి కలకారులకి బుధరావుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భజన బృందానికి జిల్లా స్థాయి ఉత్తమ ప్రధమ బహుమతి నగదు 10 వేల రూపాయాలు శ్రీ స్వామి వారి చేతులమీదుగా అందజేశారు, నర్సంపేట విటి నుండి కార్యదర్శి మెరుగుజు. రేణుక ప్రజ్ఞ ట్రైనింగ్ క్యాంప్ మరియు సహస్రాబ్దిలో పాల్గొని మన నర్సంపేట నుండి ఆమె కి ప్రశంషా పత్రాన్ని తీసుకున్నారు, ఈ సందర్బంగా విటి కార్యవర్గ సభ్యులు అందరూ కూడా ప్రశంషలు అందజేశారు, ఆనంతరం రేణుక కార్యదర్శి ఆర్ధిక విషయాలు, విష్ణు పారాయణము ఇత్యాధి విషయాలు చర్చించారు, ఆనంతరం ఉపాధ్యక్షులు వెంశెట్టి. శ్రీనివాస్ మాట్లాడుతూ మన నర్సంపేట విటి శాఖ సమస్తము అందరం కలిసి పోయి ఇంకా సేవాకార్యక్రమాల్లో ముందుండాలని చెప్పారు, సీనియర్ బాధ్యులు చల్లా. వెంకట్ రెడ్డి మాట్లాడుతు కార్యవర్గములో బాధ్యతల విషయం పునరాలోచన చెయ్యాలని చెప్పారు, రంగనాథ స్వామి మాట్లాడుతూ స్వామి వారి సేవలైన ఆరోగ్య, సంస్కార, ప్రజ్ఞ, యువ, వికాస్ కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని చెప్పారు, కార్యక్రమం లో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జరిగిన అన్ని విషయాలు ఏకాభిప్రాయంగా ఆమోదాన్ని తెలిపారు, అనంతరం సట్ల. వీరయ్య వందన సమర్పణ చేసి కార్యక్రమం ముగించారు.

# పాలకుర్తిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవాలు



**పాలకుర్తి మే 07/ ప్రజా జ్యోతి /**
మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో పంచగుళ్ళ ఆలయంలో బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు వడి బియ్యంతో ప్రత్యేక పూజలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఆర్యవైశ్య సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవిని దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు చారగొండ్ల. ప్రసాద్, రాపాక. రఘు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ప్రతి భారతీయునికీ ప్రేరణ కల్పించి అహింసా మార్గం, ధర్మపరా యణత, త్యాగస్వభావానికి మార్గదర్శకంగా నిలుస్త యన్నారు. వాసవీ మాత ఆర్యవైశ్య కుల దేవతని ఆమె చూపిన మార్గం సామాజిక సమతా బోధనకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, యువజన ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేయాలి

**కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట, ప్రజాజ్యోతి:**రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టి కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని ని బ ం ధ, న ల క ు విరుద్ధంగా వ్యవహరించే మిల్లర్లపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన నేతృత్వంలోని ఎంసిపిఐ యు ప్రతినిధి బృందం నర్సంపేట మండలంలోని ఇటుకల పెల్లి రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కట్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉన్నాయని కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరిధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులను పరదాలను తూర్పారబట్టే యంత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో కానీ రైసు మిల్లుల వద్ద కానీ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా స్పందించకపోతే తగిన విధమైన పోరాట కార్యాచరణ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ లతోపాటు రైతులు కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు
# సైనికుల్లా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపెట్టాలి
### గెలుపే లక్ష్యంగా పనిచేయాలి-మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, మే 7 ,ప్రజా జ్యోతిః** ఃరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలె పనిచేసి పార్టీ సత్తా చూపెట్టాలని మాజీ మంత్రి,పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బీ ఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయం లో బుధవారంబీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ అధ్యక్షత న బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించినారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే దిశ గా కార్యకర్తలు అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు , మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జి లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణం
### భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు కృతజ్ఞతలు
### తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్



**దేవరుప్పుల మే 07, (ప్రజాజ్యోతి):-** పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతి దాడులు చేయడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్ అన్నారు. ఇది దేశానికి గర్వకారణమని పేర్కొంటూ.. భారత సైన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్‌కు ఆపరేషన్ సింధూర్‌తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన మన సాయుధ బలగాల దృఢ సంకల్పం ధైర్యసాహసాలను చూసి గర్విస్తున్నానని ఆయన అన్నారు. కవ్వింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకున్నాం దాడులు చేస్తే సహించాం కానీ కళ్లెదుటే కట్టుకున్న వాళ్లను కాల్చి దిక్కున చోట చెప్పుకోమంటే ఏడుస్తూ ఎలా ఊరుకుంటాం నేలరాలిన ఆ కన్నీటి బొట్టు రగిలిపోతుంది ఐదోతనం తుడిచేస్తే నుదుట చెదిరిన ఆ సింధూరం విస్ఫోటనమైంది రాక్షస మూకలు నక్కి ఉన్న చోటును మృత్యు మేఘమై కమ్మేసింది త్రివిధ దళాల సాక్షిగా మిషన్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రముకలను మట్టు పెట్టింది ఇది ఇక్కడితో ముగిసిపోతుందని గట్టి హెచ్చరిక పంపింది అమాయకులను చంపడం కాదు బాధితులను ఏరి పడేయడమే లక్ష్యమని భారత్ దెబ్బ రుచి చూపిందని జై భారత్.. జై భారత్ సైన్యం అంటూ సెల్యూట్ చెప్పారు శ్రీపాల్ యాదవ్.

# వ్యవసాయ మార్కెట్ లో చలివేంద్రం ఏర్పాటు చేసిన చైర్పర్సన్ నల్ల అండాలు శ్రీరామ్



**జనగామ, (కొడకండ్ల), మే 07 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో బుధవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల అండాలు శ్రీరామ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ మండుతున్న ఎండల దృష్ట్యా, రైతులకు సౌకర్యంగా ఉండాలనే దృక్పథంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకు తాత్కాలికంగా విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పిస్తూ, మార్కెట్ కార్యాలయ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. రైతులు ఎండలో నిలబడకుండా నీరు తాగుతూ, విశ్రాంతి తీసుకుంటూ తమ ధాన్యం విక్రయ ప్రక్రియను సులభంగా కొనసాగించవచ్చని తెలిపారు. రైతుల కష్టం అర్థం చేసుకొని చిన్న సహాయం చేయాలని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఎండలు తీవ్రమైన నేపథ్యంలో వారి కొరకు ఇది కొంతైనా ఉపశమనం కలిగిస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మెన్ ఈరెంటి సాయి కృష్ణ, డైరెక్టర్లు క్రాంతి కుమార్, నామాల ఈదయ్య, ముత్యాల పూర్ణచందర్, వనంమోహన్, బత్తుల వెంకన్న, దేశగాని నాగరాజు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** వారంతా పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నారు.ఆతర్వాత ఉన్నత చదువుల రీత్యా వేరయ్యారు.దేశంలోని ఒక్కో ప్రాంతంలో ఒక్కో వృత్తిలో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. బాల్య మిత్రులను మళ్లీ కలవాలన్న వీరంతా సెల్ ఫోన్ కు పని చెప్పారు. అందుబాటులోని సోషల్ మీడియా ద్వారా అంతా ఒకచోటికి చేరారు.30 ఏళ్ల ఆనందానికి బాల్యం నాటి జ్ఞాపకాలకు వేదికైంది.ఈ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఉమ్మడి వరంగల్ లోని ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేశారు. ఉన్నత విద్యకోసం వేరు వేరు ప్రాంతాలకు తరలి వెళ్లారు.ఒకరిద్దరు తప్పితే ఇంతవరకు అందరూ ఒక చోట కలుసుకున్నది లేదు. బాల్యానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగిన వారంతా మళ్లీ కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు.అంతే అందుబాటులో ఉన్న వాట్సాప్ ఫేస్ బుక్ వంటి మాధ్యమాల ద్వారా ఒకరికొకరు మళ్లీ ఏకమయ్యారు.ఇలా ఒక చోట కలుసుకునేందుకు వారు నెల రోజుల పాటు శ్రమించారు.బుధవారం వారంతా చదువుకున్న పాఠశాలలోనే ఒక చోట చేరి సందడి చేశారు.నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లా వాసులతో పాటు ఇతర రాష్ట్రాలలో ఉన్న వారు భాగస్వాములయ్యారు. ఒకరికొకరు ఆత్మీయ అలింగనాలు చేసుకున్నారు. భావోద్వేగాలకు లోనయ్యారు.చిన్న నాటి చిలిపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని నవ్వుకున్నారు.. ఆటా పాటలతో విద్యార్థుల మాదిరిగా తన్మయత్వం పొందారు.అంతటితో ఆగకుండా సామాజిక బాధ్యతను గుర్తిస్తూ నిస్సహాయులకు అండగా ఉండాలని తీర్మాణించారు. అనంతరం అలనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఇటీవల మరణించిన పూర్వ విద్యార్థులకు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింత నిప్పుల మొగిలి,రఘువీర్, శ్రీనివాస్,సురేందర్,మధు సూదన్,సంపత్,దేవేందర్, రాజేందర్ విద్యార్థులు బుర్ర సమ్మయ్య,అకినపల్లి నాగ రాజు,రమేష్,ప్రసాద్,సతీష్ రాజిరెడ్డి,ఆఫీస్ పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంద గ్రామంలో ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవం



**వర్ధన్నపేట, మే 7 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలోజగద్గురు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి 332వ ఆరాధన గురుపూజ మహోత్సవ%శీ% ఘనంగా నిర్వహించారు.స్వాముల వారు సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్రమైన సుదినం పురస్కరించుకొని ఇల్లంద శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయం లో స్వామివారి విగ్రహాలను అలంకారంతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శ్రీపాద సతీష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజ కార్యక్రమం ఆరాధన నిర్వహించిన అనంతరం సాయంత్రం పురవీధుల లో స్వామివారిని ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమములో విశ్వబ్రాహ్మణ సంఘం మండల, గ్రామ కమిటీ,ఆలయ కమిటీ సభ్యులు కుల సంఘ సభ్యులు మహిళలు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు...

# అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**వాజేడు, మే 07, (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండలంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా మండలంలోని టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని, వాజేడునాగారం నుండి పాయబట్ల గ్రామం వరకు బీ.టి రోడ్డు నిర్మాణం, వాజేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఏడ్జర్లపల్లి గ్రామం నుండి ముత్తారం వరకు బీ.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 లక్షల వ్యాయంతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనాన్ని ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామంలో 57 మందికి, వాజేడునాగారం గ్రామంలో 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని, గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని, రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని, నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.
అనంతరం భద్రాచలం నియోజకవర్గ శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు మండలంలో అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.
అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని, వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లులు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని, 15 ఇండ్లు గ్రౌండ్ నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని, ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రా, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, తదితర శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బరిలో రాజనాల శ్రీహరి



**వరంగల్ సిటీ, మే 07(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రాజనాల శ్రీహరి ని నియమించాలని పలువురు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుల డిమాండ్ చేస్తున్నారు. బుధవారం నగరంలోని జేపీఎన్ రోడ్ లో గల రాజనాల శ్రీహరి కార్యాలయంలో కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీవారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజనాల ప్రజల మనిషి, ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తున్నారు. కరోనా కష్ట కాలంలో సైతం పేద ప్రజలకు నిత్యవసర సరుకులు అందించి భరోసా కల్పించారు. ఎవరైనా ఆపదలో ఉన్నా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తూర్పు ప్రజలకు అండగా నిలుస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పలు పదవులలో సైతం పనిచేసిన అనుభవం వారికుందన్నారు. ఇన్ని అర్హతలు వ్యక్తి జిల్లా అధ్యక్షుడు అయితే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేందుకు అవకాశం ఉందని వారు అభిప్రాయ పడ్డారు.

# విద్యార్థులకు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**పాలకుర్తి మే 07/ ప్రజా జ్యోతి /** మండలంలోని వావిలాల పాఠశాల లో పదవ తరగతి పాసైన విద్యార్థులకు బుధవారం మహాత్మా హెల్పింగ్ అండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నరసయ్య అధ్యక్షతన విద్యార్థులకు సన్మానించి ప్రోత్సహితులు అందజేసినారు. ప్రధమ బహుమతి పాము శృతి (562 మార్కులు)కి రూ. 6000/ రెండవ బహుమతి (557) పొందిన షీలా వైష్ణవి కి రూ.5000 మూడవ బహుమతి పెకటోజు శ్రీనిధి(525)కి రూ.4000 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.500 తో విద్యార్థులు తల్లిదండ్రులకు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొనుకటి రాణి,యాకూబురెడ్డి 3000 / దోపతి రామ్ రెడ్డి 5000/ రూపాయలు అందజేశారు. అనంతరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాప కులు గంట రవీందర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగి భవిష్యత్తులో సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు సేవించకూడదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 100% ఫలితాలతో ఇంతకు ముందు(2003- 04 బ్యాచ్ లో చిక్కుడు ప్రభాకర్ 534 మార్కులు సాధించాడని, ప్రస్తుతం పాము శృతి(562 మార్కులు), శీల వైష్ణవి 557 మార్కులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులను అభినందించారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉన్నతస్థాయికిచేరాలనికోరారు.ఈకార్యక్రమంలోఉపాధ్యాయులువరప్రసాద్,కొండయ్య ,నీలకంఠం,తల్లిదండ్రులు ,మాజీ ఎస్ఎంసి చైర్మన్లు షీలా లింగయ్య, కూనబోయిన కుమారస్వామి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా అమలు చేయాలి**

**- రంగాపురం గ్రామ కమిటీ సభ్యులకు సురేష్ దిశ నిర్దేశం**



**కొడకండ్ల రూరల్ ,మే 7 (ప్రజా జ్యోతి):**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు సురేష్ నాయక్ సూచించారు.బుధవారం మండలంలోని రంగాపురం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గ్రామ ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా అమలు అయ్యే విధంగా కమిటీలు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మారం బిక్షపతి, మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్ ,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ ఐతరాజు, కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మధురం రవీందర్, రాజు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# టేకులగూడెం గ్రామంలో వైద్య శిబిరం



**వాజేడు, మే 07, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల టేకులగూడెం గ్రామంలో జాతీయ కార్యక్రమాల అమలులో భాగంగా బుధవారం కొడవలి కణ వ్యాధి(సికిల్ సెల్ ఆనీమియా) నిర్ధారణ పరీక్షలు, మలేరియా నిర్ధారణ పరీక్షలను వైద్య సిబ్బంది నిర్వహించారు. అలాగే ఇందిరమ్మ ఇల్లుల భూమి పూజ కార్యక్రమంలో భాగంగా ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేసి 70 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ వాతావరణ మార్పుల వలన ఎండ తీవ్రత పెరిగి భూగర్భ జలాలు ఇంకిపోతున్న వేల ఉపరితలం మొత్తం అత్యధిక ఉష్ణోగ్రతలు ఉంటున్నాయని, దీని వలన వచ్చే వడదెబ్బ, ఇతర సంబంధిత వ్యాధులకు గురికాకుండా ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక బకాసురులు ఆగడం లేదు

**- అడ్డదారులు తొక్కుతున్నా ఇసుక మాఫియా**

**- ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి అక్రమ ఇసుక రవాణా**

**- పట్టించుకోని అధికారులు**

**కోడకండ్లరూరల్,మే07(ప్రజాజ్యోతి):** ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు.నగరం నిద్రపోతున్న వేళ అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.దేవరుప్పుల వాగు నుంచి దాదాసాహెబ్ కాలానికి చెందిన కొందరు ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుకను తీసుకొచ్చి మండలంలోని బోడోనికుంట తండా లో డంపింగ్ చేస్తున్నారు. బోడోనికుంట తండా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నిల్వ చేసిన ఇసుకను అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లరుజాము 5 గంటల వరకు ఇసుకను అక్రమంగా చుట్టుప్రక్కల ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు తండా మాఫియా.అక్కడక్కడ సీసీ కెమెరాలు ఉన్న కూడా అవి పని చేస్తున్నాయో లేదో దేవుడేరుగు.దొంగ చాటుగా ఇసుక తరలిస్తున్న విషయం అధికారులకు తెలుసా ? తెల్వదా? లేక చూసి చూడనట్టు ఉంటున్నారా?అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేవంత్ సర్కార్ చెప్పిన కూడా ఇసుక మాఫియా మాత్రం ఆగడం లేదు అధికారులు ఆపడం లేదు.ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ప్రతి సారి అధికారులు హెచ్చరించిన పట్టించుకోకుండా ఇష్టారాజ్యాంగ ఇసుకను తరలిస్తునే ఉన్నారు.మమ్మల్ని ఆపేవారే లేరన్నట్లు అడ్డదారుల్లో ఇసుకను తరలిస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి ఇసుక మాఫియా ను అడ్డుకుంటారా లేదా చూడాలి.



## 2025 మే 20దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

**కార్మిక సంఘాల ఆధ్వర్యంలో యాజమాన్యాలకు సమ్మె నోటీసులు**

**సమ్మె జయప్రదానికి 15న బైక్ ర్యాలీ**



**నర్సంపేట, ప్రజాజ్యోతి:** 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస, రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్, మున్సిపాలిటీ మేనేజర్ సానిటరీ ఇన్స్పెక్టర్ సమ్మె నోటీసును అందజేయడం జరిగింది.నాయకులు రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేష్,బిర్ టీ యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్,ఐఎఫ్ టీ యు డివిజన్ బాధ్యులు ఎలకంటి రాజేందర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ, పాల్గొని మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలంలో ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలు చేసి కార్మిక హక్కులను సాధించుకుంటే ఈ పది సంవత్సరాల కాలంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక హక్కులను చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా కొత్త చట్టాలను తీసుకొచ్చి యాజమాన్లకు పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తూ ఈరోజు కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం కొనసాగిస్తుందని పని గంటలు ఈఎస్ఐపిఎఫ్ పెన్షన్ సౌకర్యాలు పని భద్రత రకరకాల చట్టాలను తొలగిస్తూ కార్మిక వర్గాన్ని సంఘాలు పెట్టుకోకుండా అక్కులను అడగకుండా పోరాటాలను చేయకుండా నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరగడం మూలంగా కార్మిక వర్గం ప్రజానీకం కొనలేని స్థితిలో కొట్టుమిట్టాడుతూ ఇబ్బందులకు గురి అవుతున్నారు దేశంలో ఉన్న ఖనిజ సంపద ప్రభుత్వ రంగ సంస్థలను కుళ్ళు గుత్తగా కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తూ ఉన్న పరిస్థితి దాపరించిందన్నారు అందుకోసమే బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు అసోషన్స్ ఫెడరేషన్లు పిలుపునిచ్చాయి అందులో భాగంగా నర్సంపేటలో సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలకు మే 20న బందును పాటించాలని వారికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాలడుగుల రమేష్, గడ్డమీది బాలకృష్ణ, పెరుమాండ్ల రవి, నాయకులు మార్త నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య

**జిల్లా టాపర్లను అభినందించిన కలెక్టర్**

**ఎస్ఎస్ సి టాపర్ కు బహుమానంగా సైకిల్ అందజేత**

**జనగామ, ( కొడకండ్ల), మే 07 (ప్రజాజ్యోతి) :** 2025 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్ సి ఫలితాల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానము సాధించిన కొడకండ్ల గురుకుల విద్యార్థినులను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ లు అభినందించారు. ఎస్ఎస్ సి లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన బి. నాగ వైష్ణవి 583/600 కి సైకిల్ ను కలెక్టర్ బహుకరించారు. ఎస్ఎస్ సి, ఇంటర్ రెండింటిలో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్న కొడకండ్ల గురుకుల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్, అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థలో విద్యాభ్యాసం జరుగుతుందన్న విషయాన్ని ఈ ఫలితాలు రుజువు చేస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈవో



భోజన్న, వెల్ఫేర్ ఆఫీసర్స్ రవీందర్, విక్రమ్, డిఐఈవో జితేందర్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, లింగయ్య పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో బర్త్ వెయిటింగ్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**వాజేడు మే 07, (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బర్త్ వెయిటింగ్ హాల్ ను బుధవారం ప్రారంభించారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ములుగు జిల్లా



కలెక్టర్ టిఎస్ దివాకర, ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, ఐటీడీఏ ఏటూరునాగారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కోరం క్రాంతి కుమార్, వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ లతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్య అధికారి జ్ఞానస, వైద్య సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారని వారికే కమిటీలలో ప్రాధాన్యత




**పరకాల, మే 07, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ నిర్మాణంతోపాటు కార్యకర్తలను కాపాడుకుంటాం అని,త్వరలోనే గ్రామ మండల బ్లాక్ అధ్యక్షులను పూర్తిస్థాయిలో నియమిస్తామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన నిర్వహించిన పరకాల నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్లు మస్కుద్ అహ్మద్ అమీర్ అలీ ఖాన్, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, ఏఐసిసి ఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలని భావిస్తోంది అని అన్నారు.100% ఏకగ్రీవానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటే పార్టీకి డోకా ఉండదని భావిస్తున్న పార్టీ పెద్దలు ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మే 20వ తేదీ నాటికి డీసీసీ అధ్యక్షులను మే నెలాఖరు వరకు గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తి చేసేందుకు జిల్లాకు ఇద్దరు పీసీసీ పరిశీలకులుగా వచ్చారని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియమితులైన నాటి నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ పని తీరు, పార్టీ పరిస్థితిపై అధ్యయనం చేశారు. ఒక నివేదికను పార్టీ అధిష్టానానికి అందించిన నటరాజన్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించారు.2017 నుంచి పార్టీ మారని వారికే అవకాశం కల్పించాలని అధిష్టానం సూచించారని, గ్రామ, మండల, బ్లాక్, జిల్లా కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తయిన తర్వాత ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, ఇతరత్రా అంశాల గురించి విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.



## వేయి స్తంభాల దేవాలయ పరిశీలన

కూడా చైర్మన్ ఇనుగాల.

**హనుమకొండ జిల్లా ప్రతినిధిః మే 7 :(ప్రజా జ్యోతి ).**



జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ వేయి స్తంభాల దేవాలయ పరిసర ప్రాంతాలను వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ న ప్రపంచ సుందరీమణులు పర్యటన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని వేయి స్తంభాల దేవాలయానికి దైవదర్శన మునకు వస్తున్న సందర్భంగా ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి ,ఆలయ అధికారులకు, అర్చకులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసరాలతో పాటు వాహనాల పార్కింగ్ ,పారిశుద్ధ నిర్వహణ తదితర పనులను పరిశీలించి పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి,అర్చకులు,పాల్గొన్నారు.

## ఉరేసుకొని పాలేరు మృతి

**నడి కూడా, మే 7 బీ(ప్రజా జ్యోతి ).**ఉరేసుకొని పాలేరు వ్యవసాయ కూలీ బందారి శ్రీను (36)మృతి చెందిన సంఘటన బుధవారం నడికుడ



మండల కేంద్రంలో చోటు చేసుకోగా గురువారం మృతుని భార్య శైలజ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు. మృతుని భార్య శైలజ కథనం ప్రకారం నడి కూడా గ్రామంలో ఓ రైతు దగ్గర పాలేరు పని చేస్తానని డబ్బులు తీసుకొని ఆరు నెలల నుండి పని చేయకుండా మద్యానికి బానిసై తరచూ తాగి వచ్చి గొడవలు చేయడంతో మా తల్లి గారి ఇంటికి వెళ్లి పోగా ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి దూలానికి ఉరేసుకొని మృతి చెందినట్లు ఇంటి చుట్టు పక్కల వారి సమాచారం తో తెలిసిందని నా భర్త బందారి శ్రీను మృతి పై ఎలాంటి అనుమానం లేదని మృతుని భార్య తెలపడంతో పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కలెక్టరేట్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ ప్రావీణ్య.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 07, ప్రజాజ్యోతి.**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

**చొప్పదండి,మే7(ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ సమీపంలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభానికి కింద తుప్పు పట్టి పెద్ద రంధ్రం ఏర్పడింది. ఏ క్షణాన కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోయారు. గాలి అధికంగా వీచినప్పుడు సమీప ప్రజలు భయానికి గురి అవుతున్నార న్నారు. విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కాగా తక్షణమే తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన స్తంభానికి కనెక్షన్ ఇవ్వాలని జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దొంతిసారపు సంపత్ డిమాండ్ చేశారు.

# అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి

- **అంబేడ్కర్ పేరు పై విరాళాలు నిలిపివేయాలి**
- **కుల మతాలకు అతీతంగా అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తాం..**
- **అంబేడ్కర్ పేరుతో వసూళ్లకు పాల్పడితే వారిపై చర్యలు చెర్యలు తప్పవు**
- **ఆత్మకూరు అంబేడ్కర్ యువజన సంఘం**

**ఆత్మకూరు, మే 07 (ప్రజాజ్యోతి)::**



అంబేడ్కర్ ఆశయాలను కుల మతాలకు అతీతంగా కొనసాగించాలని ఆత్మకూరు అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కొందరు దళిత నాయకుల సమక్షంలో ఎవరి ప్రమేయం లేకుండా వేసిన అంబేడ్కర్ యువజన సంఘం కమిటీని రద్దు చేస్తున్నామని అంబేడ్కర్ సంఘానికి అధ్యక్షులు ఎవరు లేరని అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు తేల్చిచెప్పారు. ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు సరిపోను డబ్బులు సమకూరాయని సంఘ నాయకులు మంద రవి, బరుపట్ల కిరీటి, సంగె మహేందర్ తెలిపారు. ఇకనుంచి అంబెడ్కర్ విగ్రహం అడ్డుపెట్టుకొని వసూళ్లకు పాల్పడితే ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని సంఘ నాయకులు అన్నారు. గతంలో అంబెడ్కర్ విగ్రహం పేరు పై జమచేసి నగదును స్వాధీనం చేసుకుంటామని వీలైనంత త్వరగా అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కారణ చేస్తామని అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ పూర్తి అయ్యే వరకు మంద రవి, బరుపట్ల కిరిటీ, నత్తి చందర్, తనుగుల సందీప్, మంద చంద్ర మోహన్, బరుపట్ల అయోధ్య, సంగె మహేందర్, కొమ్ముల శ్రావణ్, కోగిల కోర్నెల్, కొందరి సంఘ నాయకులు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, అంబెడ్కర్ సంఘం నాయకులు తనుగుల సాయి కుమార్, తనుగుల రఘు, తనుగుల సురేష్, బరుపట్ల రమేష్, తనుగుల రవి, సంజీవ, నాగరాజు, సంపత్,మంద రాజు, మంద రవి, తనుగుల శంకర్, పెరుమాండ్ల ప్రభాకర్, పెరుమాండ్ల శ్రీనివాస్, పెరుమాండ్ల శివ, తనుగుల ఆనందం, జన్ను కోటి, నత్తి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా పిఓస్ మిషన్ అందుకున్న గందె వెంకటేశ్వర్లు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 07, ప్రజా జ్యోతి.**



హనుమకొండ జిల్లా పరిధిలోని వివిధ మండలాల గ్రామాల ఎరువులు పురుగుమందుల విత్తనముల డీలర్లలతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం రబీ పంటలు ఆసన్నమవుతున్న వేళ రైతులను ఉద్దేశిస్తూ వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ యజమానులతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను అందించాలని నాణ్యత ప్రమాణాలు కలిగిన ఎరువులను విత్తనాలను ఖచ్చితమైన బిల్లులతో నాణ్యత ప్రమాణాలతో కూడిన కంపెనీలను మాత్రమే క్రయవిక్రయాలు జరుపుతూ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకుండా వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పి ఓ ఎస్ మిషిన్ల ఆధారంగా డీలర్ల వద్ద గల ఎరువులను ఆధార్ కార్డు వేలు ముద్ర ఆధారంగా ఓటీపీ ద్వారా ఎరువులను కొనుగోలు చేయాలని నాసిరకం విత్తనాలు అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయ అధికారులకు సహకరిస్తూ తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని స్టాక్ బోర్డులు స్టాక్ రిపోర్టులను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా పరకాల పట్టణానికి చెందిన అరుణ ఫర్టిలైజర్ ప్రముఖ ఫర్టిలైజర్ షాప్ యజమాని గందె వెంకటేశ్వర్ల కు కలెక్టర్ చేతుల మీదుగా పిఓఎస్ మిషన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడిఏ రవీంద్ర నాయక్, జిల్లాలోని ఫర్టిలైజర్ షాప్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్మిట్ రూమ్ అశుభ్రతపై మద్యం ప్రియుల ఆగ్రహం

- నిర్వాహకుడి దురుసు ప్రవర్తన - పర్మిట్ రూములపై ఎక్సైజ్ శాఖ మౌనం..

**రామగిరి** :పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ఓ వైన్ షాపుకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూము పరిస్థితి ఘర్షణకు ఆజ్యం పోసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పర్మిట్ రూమ్‌ను సందర్శించిన పలువురు మద్యం వినియోగదారులు శుభ్రత లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని సదరు బ్రాందీ షాపు పర్మిట్ రూం నిర్వాహకుడునీ అడుగగా దురుసుగా ప్రవర్తించినట్టు తెలిసింది.

"రోజుకు రూ.1400 చెల్లించి ఈ పర్మిట్ రూమ్‌ను నిర్వహిస్తున్నా. శుభ్రత విషయంలో బాధ్యత మాది కాదు" మీ సమస్య ఏదైనా ఉంటే బ్రాందీ షాప్ యజమానులను అడగండనీ ఆవేశాన్ని ప్రదర్శించినట్లు సమాచారం. పర్మిట్ రూమ్ నిర్వహణకు రోజుకు రూ.1400 చొప్పున వసూలు చేస్తున్న బ్రాండ్ షాప్ నిర్వాహకులు ఈ విషయంలో మాత్రం అక్కడి వాస్తవ పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. నియమాల ప్రకారం పర్మిట్ రూముల్లో మాంసాహార పదార్థాలు, విడి ఆహార పదార్థాలు విక్రయించరాదు. అయినా, పర్మిట్ రూముల్లో ఈ నియమాలకు నీళ్ళుఒదిలి విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయి.

పర్మిట్ రూమ్‌ల ద్వారా లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ, నిబంధనను పాటించాని వైన్ షాపులపై ఎక్సైజ్ శాఖ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మద్యం ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం లభిస్తున్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములను నిర్వహిస్తూ, వినియోగదారులకు కనీస సదుపాయాలు కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై స్పందించాల్సిన ఎక్సైజ్ సీఐని బుధవారం సంప్రదించడానికి ప్రయత్నించినా, ఆయన అందుబాటులోకి రాలేదు.